జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, మార్చి 12, 2024 పేజీలు 09

# కాంగ్రెస్ సకల జనుల పార్టీ



**పేదోడి సొంతింటి కళ నెరవేరేందుకే ఇందిరమ్మ పథకం**
**మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్, మార్చి 11, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మరో గ్యారంటీ స్కీమ్ ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ఈరోజు ప్రారంభించుకోవడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం వల్ల పేదోడి సొంతింటి కళ నెరవేరతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాద్రి రాముడు సాక్షిగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించుకోడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే జనం పార్టీ – పేదల పార్టీ – సకల జనుల పార్టీ సకల జనుల సంక్షేమాన్ని ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని

మిగతా 9లో..

# ఫిర్యాదులపై దృష్టి పెట్టండి

- ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష చేస్తా
- అధికారులు అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి
- సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం

కరీంనగర్, మార్చి 11, (ప్రజా జ్యోతి): వివిధ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ తోపాటు ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా దర్బార్, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టవద్దని చెప్పారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై బుధవారం నుంచి సమీక్ష జరుపుతానని వెల్లడించారు. వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, తదితర అన్ని అంశాలతో మిగతా 2లో..





# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కార్యాలయ విధులకు అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలి
- ప్రజా సమస్యల పట్ల అలసత్వంతో వ్యవహరిస్తే చర్యలు
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయంలో అవసరమైన సదుపాయాలపై ప్రతిపాదనలు సమర్పించాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి –11: ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన తోట

మిగతా 9లో..

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తోంది

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

వేములవాడ, మార్చి 11, (ప్రజా జ్యోతి): వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల,చెక్కపల్లి, నూకలమర్రి, నమలిగుండు పల్లి ఫాజులునగర్, వట్టెంలా గ్రామాల్లో మహిళా సమైక్య భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణానికి, ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇందులో మిగతా 2లో..



# పరమ పవిత్రం... రంజాన్ మాసం



- నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం
- జగిత్యాల జిల్లాలో 30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు
- నోరూరించే హలీం కేంద్రాలూ సిద్ధం
- జిల్లాలో వేడుకలకు ముస్తాబైన మసీదులు, దర్గాలు

జగిత్యాల ప్రతినిధి, మార్చి 11 (ప్రజాజ్యోతి) : మత సామరస్యానికి, భక్తి భావానికి ప్రతీకగా నిలిచే విశిష్టమైన పర్వదినం రంజాన్. సోమవారం నెలవంక కనిపించడంతో ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. అల్లాకు ప్రీతికరమైన ఈ నెలలో ముస్లింలు కేవలం దేవున్ని ధ్యానిస్తూ పుణ్యకార్యాలకే పరిమితమవుతారు. దాన ధర్మాలు, నమాజ్ చేస్తూ ఖురాన్ పఠిస్తూ ఎంతో నిష్ఠగా ఉంటారు. ఈ నెల రోజుల్లో పేదలకు సాయం చేయాలని చెబుతుంటారు. కుటుంబ మిగతా 2లో..



## ఫిర్యాదులపై దృష్టి పెట్టండి

మొదటిపేజీ తరువాయి..
ఆయా మండలాల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి రోజు 20 దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష చేస్తానని తెలిపారు. ప్రతి ఫిర్యాదు పై పూర్తి వివరాలు తెలుసుకొని పేదలకు అండగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ అంశంలో నిర్లక్ష్యంగా మాత్రం ఉండవద్దని సూచించారు. ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 330 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 24, డిపిఓ కార్యాలయానికి 17, ఆర్డిఓ కార్యాలయానికి 14, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 30, కొత్తపెల్లి తహసిల్దార్ కార్యాలయానికి 21, మానకొండూర్ 17, చొప్పదండి 14, శంకరపట్నం 13, హుజురాబాద్ 13, తిమ్మాపూర్ 11, వీణవంక తహసిల్దార్ కార్యాలయానికి 10 దరఖాస్తులు వచ్చాయి. వారధి సొసైటీ కార్యాలయానికి 9 దరఖాస్తులు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టిసారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**పోషణ్ పక్వాడా పోస్టర్ ఆవిష్కరణ**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న పోషణ్ వారోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన పోషణ్ పక్వాడా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డీఆర్వో పవన్ కుమార్, ఆర్డిఓ కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, మెప్మా పీడీ రవీందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తోంది

మొదటిపేజీ తరువాయి..
భాగంగానే వేములవాడ రూరల్ పరిధిలో పలు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఎమ్మెల్యేలకు ప్రత్యేక నిధులు ఇవ్వలేదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా 10 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. అలాగే గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.



# నిరుపయోగంగా కాళేశ్వరం ప్రాజెక్టు

**నిధులు నీళ్లపాలేనా?**
**కాళేశ్వరానికి హాలిడేస్!**



మంథని, మార్చి 11 (ప్రజా జ్యోతి): మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ల ఈ మూడింటి పనుల్లోనూ అవకతవకలు, నాణ్యతా లేమి చోటు చేసుకున్నాయి. ప్రస్తుతంకాళేశ్వరం ప్రాజెక్టుకు హాలిడేస్!తెలంగాణలోని గత కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో ఎంతో అట్టహాసంగా, వేలాది కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో పలు అవకతవకలు, నాణ్యతా లోపాలు బయటపడ్డ సంగతి తెలిసిందే. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో పనులు నాసిరకంగా ఉండటంతో వాటిలో పిల్లర్లు కుంగిపోవడం, బ్యారేజీకి నెర్రెలు ఇవ్వడం, పగుళ్లు రావడం జరిగాయి.కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు నింపాలంటే ముందు దీనికి ఎగువన నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీటిని నింపాల్సి ఉంటుంది. అయితే ఈ మూడింటి పనుల్లోనూ అవకతవకలు, నాణ్యతా లేమి చోటు చేసుకున్నాయి. దీంతో వీటిలో నీటిని నిల్వ చేయడం సాధ్యం కాదని తేలిపోయింది. ఈ నేపథ్యంలో మరమ్మతులు చేసే వరకు కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయడం సాధ్యం కాదని అంటున్నారు.మేడిగడ్డ బ్యారేజీలో కుంగిపోయిన పిల్లర్లు, నెర్రెలిచ్చిన గోడలకు మరమ్మతులు చేయాలంటే నాలుగు నెలల తర్వాతే సాధ్యమంటున్నారు. అన్నారం, సుందిళ్ల పరిస్థితి కూడా ఇదేనని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆ బ్యారేజీల్లో నిల్వ చేసిన నీటిని వదిలేసి వాటిని ఖాళీ చేస్తున్నారు. నీటి నిల్వ అలాగే ఉండే బ్యారేజీ గోడలపై ఒత్తిడి పెరిగి.. ఏ క్షణమైనా అవి మరింత ప్రమాదకర స్థాయికి చేరొచ్చని ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు ప్రభుత్వానికి సూచించినట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నిల్వ ఉన్న నీటిని వదిలేసి బయటకు పంపుతున్నారు. ఈ బ్యారేజీల గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ బ్యారేజీల డిజైన్లు, నిర్మాణాన్ని పరీక్షించేందుకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో ఆరుగురితో నిపుణుల కమిటీని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఎన్డీఎస్ఏ విధాన, పరిశోధన విభాగం డిప్యూటీ డైరెక్టర్ అమిత్ మిత్తల్ ఉత్తర్వులు ఇచ్చారు.నిపుణుల కమిటీ మూడు బ్యారేజీల్లో ఏర్పడిన సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు సూచించడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిఫారసు చేయాల్సి ఉంటుంది. ఇందుకు నాలుగు నెలల గడువు విధించారు.నిపుణుల కమిటీ బ్యారేజీలను పరిశీలించి నివేదిక సమర్పించాకే మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టడానికి ఆస్కారముందని ఇప్పటికే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో వచ్చే నాలుగు నెలలపాటు కాళేశ్వరం ప్రాజెక్టుకు హాలిడే ప్రకటించినట్లేనని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు జూలై తొలి వారం తర్వాతే బ్యారేజీల పునరుద్ధరణ పనులు చేపట్టే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. మరమ్మతులు చేపట్టాలంటే నిపుణుల కమిటీ సిఫారసులు, సూచనల కోసం వేచిచూడక తప్పని పరిస్థితి ఉందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 6న నిపుణుల కమిటీ బ్యారేజీల పరిశీలనకు రానుందని తెలుస్తోంది.కాగా గతేడాది అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్ కుంగిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వరుసగా రెండుసార్లు అన్నారం బ్యారేజీకి బుంగలు ఏర్పడి భారీగా నీళ్లు లీక్ అయ్యాయి. ప్రణాళిక, డిజైన్లు, నిర్మాణం, నాణ్యత, పర్యవేక్షణ, నిర్వహణ లోపాలతోనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని గతంలో ఎన్డీఎస్ఏ ఏర్పాటు చేసిన మరో నిపుణుల కమిటీ తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే.

# పరమ పవిత్రం... రంజాన్ మాసం

మొదటిపేజీ తరువాయి..
సభ్యులతో సమయం గడుపుతూ అల్లాకి ప్రార్థనలు చేస్తూ కఠిన ఉపవాస దీక్షలతో రంజాన్ నెల జరుపుకుంటారు. రంజాన్ పండుగ మానవాళికి హితాన్ని అందిస్తుంది. ముస్లింలు చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల రంజాన్ పండుగ జరుపుకుంటారు.

**నెల రోజుల పాటు పవిత్రంగా ఉపవాసం చేస్తూ..**

చాంద్రమానాన్ని అనుసరించి రంజాన్ పండుగ జరుపుకోవడానికి గల కారణం ఆ మాసంలో ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఆవిష్కృతం కావడమే. అందుకే ఈ నెలలో రంజాన్ పండుగకు ప్రాముఖ్యత ఏర్పడింది. ఖురాన్ లో రంజాన్ నెలలో విధిగా ఆచరించవలసిన నియమం ఉపవాస వ్రతం. ముస్లింలు ఈ నెల మొత్తం కఠినమైన ఉపవాసం చేస్తారు. ప్రతి రోజు సూర్యోదయానికి ముందు తిని రోజంతా ఉపవాసం ఉంటారు. ఉపవాసాన్ని సూర్యాస్తమయం తర్వాత విరమిస్తారు. మంచిపనులతో అల్లాను మెప్పించేందుకు ప్రయత్నిస్తారు. ఎలాంటి చెడు తలంపులూ మనసులోకి రానివ్వకూడదని నమ్ముతారు. కల్మా తయ్యిబా చదవడం, పాపాల గురించి పశ్చాత్తాపం, స్వర్గప్రాప్తి కావాలనే కోరిక, నరకాగ్ని నుంచి కాపాడమనే విన్నపం చేస్తూ అల్లాను వేడుకుంటారు. ముస్లింలు ఉపవాస సమయంలో ఎలాంటి పరిస్థితులలో కూడా తమ దృష్టిని చెడు వైపు వెళ్లకుండా జాగ్రత్తలు పాటిస్తారు. వారి దృష్టి మొత్తం ఆ భగవంతుడుపై ఉంచాల్సి ఉంటుంది. అలాగే ఖురాన్లో సంపాదించిన డబ్బుతో ఇఫ్తార్ విందు ఇవ్వకూడదనే కఠిన నియమం ఉంది. అబద్ధాలు చెప్పడం, చాడీలు చెప్పడం, అనవసర కబుర్లతో కాలయాపన, నోటిదురుసు లాంటివీ ఉపవాస స్ఫూర్తికి విరుద్ధమని ఖురాన్ లో రాసి ఉంది. అలాగే పరోక్షనింద వల్ల ఉపవాసం భంగం కలుగుతోంది. ఉపావాసం ప్రారంభించాక నోటిలో వచ్చే ఉమ్మి కూడా మింగకూడదు. అంత పవిత్రంగా, కఠినంగా ఉపవాస దీక్షను ఆచరిస్తారు. ఈ మాసంలో పేదవారికి జకాత్ చెల్లిస్తారు. జకాత్ అంటే పవిత్రత, రంజాన్ మాసంలో ఉపవాసలతో పాటు జకాత్ చెల్లించడం తప్పనిసరి. ధనికుడు తాను పవిత్రుడు అయ్యేందుకు ఏడాదికి ఒకసారి అతని సంపద నుంచి రెండున్నర శాతం పేదలకు దానంగా అందిస్తారు. ఇందులో ధనం, బంగారం, వస్తువులు సైతం ఇస్తారు. ఈ జకాత్ చెల్లిస్తే పుణ్యం వస్తోందని నమ్ముతారు. ఈ పండగను పేదోడు,



ధనికుడనే తేడా లేకుండా పవిత్రంగా జరుపుకుంటారు.

**ఉత్తమ గుణాలు అలవాటు చేసేందుకు..**

జకాత్ తో పాటు ఫిత్రా దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటలా తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు, అభాగ్యులకు, సంపన్నులైన ముస్లింలు పండగ సందర్భంలో దానం చేయాలని, ఇస్లాం మతం బోధిస్తోంది. ఉపవాస వ్రతాలు విజయవంతం కావడానికి, దేవుని పట్ల కృతజ్ఞతగా, పేదలకు ఫిత్రా దానం చేయడం సదాచారం. ఫిత్రా దానాన్ని విధిగా నియమించడానికి కారణం, ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు భావనలు, తలంపులు, ఆలోచనలు, నోటి నుండి వెలువడే అసత్యాలు, అనాలోచిత పొరపాటు అన్నీ క్షమించపడతాయని మహమ్మద్ అనుచరుడు అబ్దుల్లా బిన్ మసూద్ ఉవాచ. రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందులో, ఆత్మీయ స్వభావాలు ప్రస్ఫుటం అవుతాయి. సామూహిక జీవన విధానానికి, విశాల ఆలోచన దృక్పథానికి, ఇఫ్తార్ విందులు నిదర్శనాలు. పవిత్ర ఆరాధనలకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి, క్రమ శిక్షణ కు, ఇంద్రియ నిగ్రహమునకు, స్వీయ నియంత్రణకు, దాతృత్వానికి, ఆలవాలమైన రంజాన్ మాసం, మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి, మార్గాన్ని సుగమం చేస్తుంది. మానవుడిలో ప్రేమాభిమానాలు, క్రమశిక్షణ, కర్తవ్య పరాయణత్వం, సహనం, దాతృత్వం, పవిత్ర జీవనం, న్యాయమార్గానుసరణం, ఆర్థిక సమానత్వం, సర్వమానవ సౌభ్రాతృత్వం మొదలైన ఉత్తమ గుణాలు అలవాటు చేసేందుకు సర్వశక్తి, సర్వవ్యాప్తి, సర్వసాక్షి అయిన అల్లాహ్ రంజాన్ మాసాన్ని ప్రసాదించాడని విశ్వసిస్తారు.

**దానధర్మాలకు ప్రాధాన్యం...**

రంజాన్ మాసాన్ని దివ్య ఖురాన్ భూమిపై అవతరించిన మాసంగా భావిస్తారు. ఈ నెలలో 'సఫిల్' చదివితే 'ఫరజ్' చదివినంతగా... అంటే 70సార్లు నమాజ్ చేసిన పుణ్యం వస్తుందని ఇస్లాం గ్రంథాలు ప్రబోధిస్తున్నాయి. ఈ మాసంలో ముస్లింలు దానధర్మాలకు (జకాత్, ఫిత్రాకు) ప్రాధాన్యతనిస్తారు. ఈ నెల రోజుల్లో చేసిన దానాలు 70 రెట్లు అధిక ఫలితాన్ని అందిస్తాయని వారి నమ్మకం. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఫిత్రా (నిర్ణీత దానం) తప్పనిసరిగా చేయాలని నియమం ఉంటుంది.

**రంజాన్ సందర్భంగా హలీం రుచులు సిద్ధం**

రంజాన్ మాసంలో లభించే ప్రత్యేక వంటకం హలీం. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ వరకే పరిమితమైన హలీం దశాబ్ద కాలంగా తెలంగాణలో అన్ని నగరాలు, పట్టణాలకు విస్తరించింది. ముఖ్యంగా జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ వంటి పట్టణాల్లో పెద్ద ఎత్తున రంజాన్ స్పెషల్ హలీం విక్రయాల కోసం స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల రోజులపాటు హలీం విక్రయాలు జోరందుకోనున్నాయి.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు ప్రహరీ గోడ నిర్మించాలని వినతి

**పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్**

జమ్మికుంట, మార్చి11( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానం కి పూర్తికాని ప్రహరీ గోడను పూర్తి చేయాలని పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ప్రిన్సిపాల్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రహరీ గోడ లేకపోవడంతో కొంత మంది అసాంఘిక కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు. బయట వ్యక్తులు లోపలికి రావడం ద్వారా అనేక రకాల సమస్యలు విద్యార్థులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రహరీ గోడ నిర్మించి డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు కు భద్రత కల్పించాలని ప్రిన్సిపాల్ కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సకాలంలో ప్రహరీ గోడ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సకాలంలో గోడ నిర్మించని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఓజ్జా శ్రీకాంత్, జక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కరువు

**బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**



మంథని, మార్చి 11 (ప్రజాజ్యోతి): మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్నప్పటికీ ఇక్కడ పని ప్రదేశంలో అధికారులు టెంటు ఏర్పాటు చేయలేదని మంచినీటి సౌకర్యం మెడికల్ కిట్లు అందుబాటులో లేవని అన్నారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని వారానికి ప్లే స్లిప్పులు ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కొలతలను తగ్గించాలని అధికారులను డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించి పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.రోజు కూలి 600 రూపాయలు ఇచ్చి పని దినాలను 200 రోజులకు పెంచి కూలీలకు ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బడుగు సమ్మయ్య,ఎనగందుల రవి,ఇసంపల్లి మహేందర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో బీఆర్ఎస్ కు షాక్

**కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్**
**ఇద్దరు కౌన్సిలర్లు బారాస నేతలు**
**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**





జగిత్యాల టౌన్, మార్చి 11 (ప్రజాజ్యోతి): జగిత్యాలలో బీఆర్ఎస్ కు బారిషాక్ తగిలింది. జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, ఒక బిఆర్ఎస్ కౌన్సిలరు చదువుల తిరుపతమ్మతో పాటు ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ వారణాసి మల్లవ్వ పెద్ద ఎత్తున బారాస నాయకులు పార్టీని వీడి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో సోమవారంకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జగిత్యాల పురపాలకలో చైర్పర్సన్ ఎన్నిక నిర్వహించగా భారాసకు చెందిన 12 మంది కౌన్సిలర్లు ప్రతి పక్షాల సహకారం అనుకూల కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. దీంతో పురపాలక చేర్ పర్సన్ గా జ్యోతి ఎంపికయ్యారు. దీంతో జ్యోతితో పాటు బారాస నాయకులు యువ న్యాయవాది సిరిపురం మహేందర్ బోగోజి ముఖేష్ ఖన్నా ఆడేపు సత్యం సిరిపురం వెంకటయ్య తిరుమలయ్యలు బారసాను వీడి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా జీవన్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ డువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీకోసం అంకిత భావంతో పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన మైనారిటీతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మాట్లాడుతూ మళ్ళీ మేము సొంతింటిలోకి వచ్చామని జీవన్ రెడ్డి నాయకత్వంలో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భవిస్తున్నని తెలిపారు. మొదటగా 20 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీలో పని చేశామని అనుకోని పరిస్థితుల్లో బారసలో చేరి కౌన్సిలర్ గా గెలిచిన ఆ పార్టీ ఎమ్మెల్యే విధానాలు నచ్చక సంతృప్తిగా లేనని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపించికుందామనిఅందరూ కలిసి పని చేస్తేనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష 30 మంది యువత బిఆర్ఎస్ బీజేపీ పార్టీలో నుండి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్ మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, విజయలక్ష్మి, బండ శంకర్, గాజంగి నందయ్య, అనిత, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, ములస్థం లలిత, నాయకులు మన్సూర్, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, చిట్ల అంజన్న అనుమల్ల చంద్రం, గౌతంరెడ్డి, రఘువీర్ గౌడ్, సామ్రాట్, బొల్లి శేఖర్, మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకాన్ని అర్హులైన ప్రజలు వినియోగించుకోవాలి

**విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) మార్చి -11: అర్హులైన ప్రజలందరూ గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో గృహజ్యోతి కాలంలో యుఎస్ సి నెంబర్ వేసిన తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకం గృహ జ్యోతి అమలవుతుందని, అర్హత కలిగిన మిగిలిన తెల్ల రేషన్ కార్డుదారులు సైతం ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలో గానీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయంలో తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని గృహ జ్యోతి సబ్సిడీ పొందాలని అన్నారు. ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్యాలయంలో తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంటు సర్వీస్ నెంబర్ నమోదు చేస్తే తమ ఫోన్ నెంబర్ కు ఓటిపి వస్తుందని, సదరు ఓటిపి కొట్టినట్లయితే, ప్రస్తుతం ఇచ్చిన విద్యుత్ బిల్లు కూడా జీరో బిల్లుగా మారుతుందని, మీకు సమీపంలోని ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసర్ లేదా సెక్షన్ ఏఈని సంప్రదించి జీరో బిల్లు పొందవచ్చని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి మామూలు బిల్లు వచ్చిన వారు తప్పకుండా ఎంపీడీవో, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించి జీరో బిల్ తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి వచ్చే గృహ జ్యోతి సబ్సిడీని ప్రతి ఒక్క అర్హులు వినియోగించుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించని వారు ఉన్నట్లయితే వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్ కు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పొందాలని, సర్వీస్ బిల్ స్టాప్ అయినట్లయితే ఎంత డబ్బులు కట్టాలో చూసుకుని దానిలో కొంత భాగం చెల్లించినట్లయితే వారి సంబంధీకులు కొడుకులు, కూతుళ్లకు కొత్త సర్వీసులు ఇవ్వబడతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏ వినియోగదారుడు కూడా మీటర్ లేకుండా ఉండవద్దని అందరూ మీటర్లకు మీ సేవలో నమోదు చేసుకుంటే కొత్త కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. దొంగతనంగా విద్యుత్తు వాడుతున్న వారిపై గతంలో నమోదు చేసిన కేసులు పెనాల్టీ వేశారని, వాటిలో కొంత భాగం చెల్లించిన కొత్త మీటర్కు డిపార్ట్మెంట్లో ఆదేశాల ప్రకారం మీ సేవలో డబ్బులు చెల్లించిన వారికి మీటర్ కనెక్షన్ ఇస్తామని తెలిపారు. వ్యవసాయ బావులకు కూడా కరెంట్ కనెక్షన్లు త్వరితగతిన ఇస్తామని ట్రాన్స్ ఫార్మర్ల పై ఉన్న వినియోగదారుల కన్నా అదనంగా లోడు వేసే వారు వెంటనే డబ్బులు చెల్లించితే వారికి సర్వీస్ నెంబర్లు ఇస్తామని, అవసరమైన అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతులు వారి ట్రాన్స్ ఫార్మర్ పై అదనపు లోడు వేసే వారిని అడ్డుకోవాలని, అదనపు ట్రాన్స్ఫార్మర్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని అందరికీ నాణ్యమైన విద్యుత్తు అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ కు తెలియజేయాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

**సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే www.cyber-crime.gov.in నందు రిపోర్ట్ చేయండి**
**1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి**
**సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి**



జ్యోతినగర్ ,(ప్రజజ్యోతి), మార్చి 11: రామ గుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు ఐపీఎస్., (ఐజి) ఆదేశాల మేరకు ఎస్బిఐ బ్యాంకు జ్యోతి నగర్, ఎన్టీపీసీ లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, www. cybercrime. gov.in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in/ ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు. అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, కానిస్టేబుల్స్, డీ. శ్రీనివాస్, నిమ్మతి శ్రీని వాసు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కన్నేసిన వారిపై చర్యలు చేపట్టాలి

**యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్**
**ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు పిర్యాదు**



కరీంనగర్, మార్చి 11, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ భూములు కన్నేసిన వారిపై చర్యలు చేపట్టాలని యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ సోమవారం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు పిర్యాదు చేశారు. జిల్లా కేంద్రంలోని కొత్తపల్లి మండలం స్థానిక కమాన్ పూర్ గ్రామ శివారులో గల 116 సర్వే నెం స్థలాన్ని గత ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే దివంగత ఎమ్. సత్యనారాయణ నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చుటకు గాను ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించడం జరిగిందన్నారు. అందులోని మిగులు భూమిని స్థానిక అవసరాల కోసం పార్క్, వాటర్ ట్యాంక్ కోసం వదిలిన భూమిని ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అండదండలతో స్థానిక కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ జింక సంపత్, ఉప సర్పంచ్ బోనాల మాదవి మునీందర్, 10వ వార్డ్ మెంబెర్ పొన్నం మహిపాల్, 1వ వార్డ్ మెంబెర్ అరిగల సులోచన మల్లేశం, 6వ వార్డ్ మెంబెర్ తోడేటి శారదా మధు, 7వ వార్డ్ మెంబెర్ క్యాదాసి సతీష్, 4వ వార్డ్ మెంబెర్ బోనాల మురళిలు గ్రామంలోని స్థానిక 10వ వార్డ్ లో నివాసముంటున్న జేసిబి యజమాని శంషోద్దీన్ ని ఆర్థిక ఆశా రూపకంగా ప్రోత్సహించడం జరిగిందన్నారు. అట్టి స్థలంలో బెస్మిట్ లు నిర్మించి, తాత్కాలిక షెడ్లను ఏర్పరచడం జరిగిందని, తప్పుడు దారిలో దొంగ దస్తాలు, సృష్టించి ఇంటి నెంబర్లను, విద్యుత్ మీటర్లను సమకూర్చి అక్రమంగా ఆ భూ స్థలాన్ని అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, గోపి, బుర్ర హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణ ఏర్పాటు అందరి బాధ్యత

**మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ**
**ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు**



సిరిసిల్ల, మార్చి 11, (ప్రజాజ్యోతి): పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ మాట్లాడుతూ మహిళలే ఈ సమాజానికి మణిహారాలని, ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు ఉంటారని అన్నారు. మహిళలు చిన్నతనంలో కూతురిగా, చెల్లిగా, అక్కగా పుట్టింటితో అనుబంధం ఏర్పరుచుకొని, పెళ్లి తర్వాత భార్యగా, అమ్మగా కుటుంబ యజమానురాలిగా ప్రతి ఇంటికి గృహలక్ష్మిలా ఇంట్లో అన్ని పరిస్థితులను చక్కదిద్దుకుంటూ కుటుంబాన్ని చక్కటి ద్రవలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో పురుషులతో సమానంగా అన్ని రంగాలలో మహిళలు ముందుంటూ తల్లిదండ్రులకు, భర్తకు అన్ని విషయాలలో బాసటగా నిలుస్తున్నారన్నారు. లింగ వివక్ష లేని సమాజాన్ని ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాంటి సమసమాజ నిర్మాణ ఏర్పాటు మనందరి బాధ్యత అన్నారు. అనంతరం మహిళా పాలకవర్గ సభ్యులను, మహిళా ఉద్యోగులను పురపాలక సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

## యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు
# భవిష్యత్తులో వ్యాపార అవకాశాలు కూడా కల్పిస్తా





మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 11 ( ప్రజా జ్యోతి ) : కోరుట్ల నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు భవిష్యత్తులో కూడా వ్యాపార అవకాశాలు కూడా కల్పిస్తానని కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. సోమవారం మెట్ పల్లి వెంకటరెడ్డి గార్డెన్ కోరుట్ల నియోజకవర్గ యువతకు ఉద్యోగా జాబ్ మేళా ప్రారంభోత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ జాబ్ మేళా ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కోరుట్ల నియోజకవర్గ యువత కోసం 60 కంపనీలతో జాబ్ మేళ నిర్వహిస్తున్నామని, కోరుట్ల యువత భవిత కోసం వచ్చిన కంపనీ ప్రతినిధులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఇంటర్వ్యూస్ కి సుమారు 3500మందిహాజరైనారని ఇందులో 2000 మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని తెలిపారు. రానివారుఅధైర్యపడకుండ ఉండాలని, భవిష్యత్ లో జాబ్ మేళాలతో పాటు, వ్యాపార అవకాశాల కోసం వ్యాపార దిగ్గజాలతో సమావేశాలు ఏర్పాటు చేసి యువతను వ్యాపార రంగం వైపు కూడా వెళ్లేలా కృషి చేస్తానని అన్నారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం, యువతకు ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రానావేణి సుజాత , వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, ఎంపీపీ మారు సాయిరెడ్డి, కౌన్సిలర్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం

మంథని, మార్చి 11 (ప్రజా జ్యోతి) : పవిత్ర మాసం రంజాన్ ప్రారంభాన్ని సూచించే నెలవంక. సౌదీ అరేబి యాలో ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించిందని సౌదీ ప్రెస్ ఏజెన్సీ నివేదించింది.దుమ్ము, ధూళితో నిండిన వాతావరణంలో సౌదీ అరేబియాలోని వివిధ ప్రాంతాల్లోని ఖగోళ అబ్జర్వేటరీలు, పలు కమిటీలు నెలవంక కోసం వెతికాయి.ఈ ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో మార్చి 11 నుండి సౌదీ అరేబియాలో రంజాన్ నెల మొదలైంది.ముస్లింలు ఉపవాసాలు మొదలు పెట్టారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), ఖతార్ కూడా సోమవారం రంజాన్ 2024 మొదటి రోజు అని ప్రకటించాయి.ఇక భారతదేశంలో మార్చి 12 నుండి ఉపవాసాలను పాటిస్తారు.భారతదేశం, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో కూడా, పవిత్ర రంజాన్ మాసం మార్చి 12, మంగళ వారం నుండి ప్రారంభమవు తుంది. ఈ నెలలో, ముస్లింలు తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉంటారు.రంజాన్ సమయంలో ఉపవాసం ఉండటం ఇస్లాం ఐదు స్తంభాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ముస్లింలు 29 లేదా 30 ఉపవాసాలు పాటిస్తారా అనేది తిరిగి చంద్రుని దర్శనంపై ఆధారపడి ఉంటుంది. ఇది నెల ప్రారంభం, ముగిం పును నిర్ణయించడంలో కీల కమైనది. రంజాన్ మాసం ముగిసిన తరువాత ముస్లిం లు ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు.

## దీక్ష విరమణ చేసిన మామిడి నారాయణరెడ్డి



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 11 ( ప్రజా జ్యోతి ) : చెరకు ఫ్యాక్టరీ పునఃప్రారంభం చేసే వరకు దీక్ష చేపడతామని దీక్ష చేపట్టిన మామిడి నారాయణ రెడ్డి చెరకు ఫ్యాక్టరీ రానున్న రోజుల్లో ఫ్యాక్టరీ ని పునఃప్రారంభం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడంతో సోమవారం కొండగట్టు ఆంజనేయ స్వామి కి మొక్కులు చెలించి మామిడి నారాయణరెడ్డి దీక్ష విరమణ చేశారు. సందర్భంగా మామిడి నారాయణ రెడ్డి కి మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్,కూన గోవర్ధన్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి,ఓషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు దామెరా రాజశేఖర్ రెడ్డి,వెంపేట మాజీ ఉప సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,సామల్ల గంగాధర్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,జీడుల శ్రీలోక్ రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నిర్విరామంగా కొనసాగుతున్న శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్

**నితం వార్డు సమస్యల పరిశీలన**
**చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**




సుల్తానాబాద్ మార్చ్ 11( ప్రజా జ్యోతి ) నిత్యం వార్డు సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్విరామంగా కొనగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పేర్కొన్నారు సోమవారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు శ్రీరామ్ నగర్ లో పారిశుధ్య పనులను చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు గారు పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ వార్డు ప్రజలు కాలనీలను పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతగా వ్యవహరించాలని కాలనీలు శుభ్రంగా ఉంచుకునేందుకు మురుగు కాలువలలో చెత్త చెదారం వేయవద్దని సింగిల్ యుజ్ ప్లాస్టిక్ కవర్లు వంటి వస్తువులను పూర్తిగా నిషేధించాలని వాటి ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు .కాలనీలలో రోడ్ల పై గాని ఇంటి చుట్టుపక్కల ఎలాంటి పిచ్చి మొక్కలు చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకుంటే దోమలు ఈగలు దరిచేరకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గారితో పాటు 9వ వార్డ్ కౌన్సిలర్ గొట్టెం లక్ష్మి మల్లయ్య గారు సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ జవాన్ ఆనంద్ లతోపాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

## టీకాలతో వ్యాధుల నుంచి రక్షణ

**వెటర్నరీ వైద్యాధికారి దివ్యశ్రీ**



కథలాపూర్, మార్చి 11(ప్రజాజ్యోతి): మూగజీవాలకు సరైన సమయంలో టీకాలను వేయించడం వల్ల వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని కథలాపూర్ వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ అన్నారు. సోమవారం మండలంలోని దులూరు గ్రామంలో గొర్రెలకు పోక్స్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మండల వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో దాదాపు 2500 గొర్రెలకు వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి 6 నెలల కంటే తక్కువ వయస్సు ఉన్న గొర్రె పిల్లలకు టీకాలు తప్పనిసరిగా పెంపకందారులు వేయించుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గొర్రెల పెంపకందారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలపై ఆత్మవిశ్వాసం కలిగించేందుకు ఫ్లాగ్ మార్చ్

**సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

సిరిసిల్ల, మార్చి 11, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ, అంబేద్కర్ చౌక్, పాత బస్టాండ్, కొత్తచెరువు, పెద్దబజార్, వెంజటేశ్వర టెంపుల్ ,గాంధీ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండ,ప్రజల్లో ఎన్నికల పట్ల భద్రత, బరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని



తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో సమస్యత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో టౌన్ సి.ఐ రఘుపతి, సాయుధ బలగాల సిబ్బంది, జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# పలు షాపులపై దాడులు నిర్వహించిన మున్సిపల్ అధికారులు

మెట్ పల్లి మార్చ్ 11 ( ప్రజా జ్యోతి) : మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో సోమవారం పట్టణంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఆధ్వర్యంలో పలు ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ ల పై దాడులు, ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న కిరాణా దుకాణాలపై మునిసిపల్ అధికారులు దాడులు నిర్వహించి జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీల యజమానులు, లైసెన్స్ తీసుకోకుండా ఐస్ క్రీమ్ లా పైన మనోఫ్యాక్చరింగ్ డేట్ ఎక్స్ పైర్ డేట్ లేక అమ్ముతున్నారన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించకుండా ఉంటున్నారని, నా దృష్టికి వచ్చిందని వివరించారు. ఈ తతంగం పై దాడులు నిర్వహించి చూడగా కొంతమందికి లైసెన్స్ లేకుండ మనుఫ్యాక్చరింగ్ డేట్ లేకుండా ఎక్స్ పైర్ డేట్లేకుండాఅమ్ముతున్నారని తెలిపారు. పరిశుభ్రత పాటించడం లేని వారికి జరిమానా విధించడం జరిగిందన్నారు. లైసెన్స్ లేకుండా డేట్ లేకుండా అమ్మినచో పరిశుభ్రత పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. పలు షాపులలో ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నందున ప్లాస్టిక్ కవర్ స్వాధీనం చేసుకుని జరిమానా విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పున్నం నాయక్, నరేష్, అశోక్, నరసయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

ముస్తాబాద్ మార్చి 11(ప్రజాజ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎంపీపీ జనగామ శరత్ రావు అధ్యక్షతన ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి గుండం నరసయ్య, సెస్ డైరెక్టర్ చందుపట్ల అంజిరెడ్డి,పలు గ్రామాల ఎంపీటీసీలు,ప్రత్యేక అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొని మండలంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి,జరగాల్సిన పనుల గురించి సభాధ్యక్షులు ఎంపీపీ జనగామ శరత్ రావు ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకుని వాటిపై గల సందేహాలను సభ్యుల సలహాలతో అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ముస్తాబాద్ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ మండల విద్యాశాఖ అధికారిని ముస్తాబాద్ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పరిస్థితిపై మరియు విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహార విధివిధానాలపై ప్రశ్నించారు.మండల విద్యాధికారి మాట్లాడుతూ ఐదు మండలాలకు తానే ఇన్చార్జి కావడం వల్ల ముస్తాబాద్ మండలంలో గల ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతులే





కాకుండా పాఠశాలల తనిఖీకి కూడా తనకు సమయం సరిపోవడం లేదని వీలైనంత వరకు పాఠశాలలను తనిఖీ చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం మరియు విద్యా బోధనలపై తెలుసుకొని తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గుండెల్ని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాలను ఎందుకు ఆపడం లేదని రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ అధికారులను ప్రశ్నించారు. అక్రమ లేఅవుట్లను మరియు అక్రమ నిర్మాణాలను ఆపకపోవడానికి రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులకు ముడుపులు చెందాయ అని నిలదీశారు. ముస్తాబాద్ ఎంపీటీసీగా గెలిచి నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఇట్టి విషయంపై ఎన్నిసార్లు సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించిన సమాధానం చెప్పకపోగా అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ విషయంపై ఎంపీపీ జనగామ శరత్ రావు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను మరియు అక్రమ లేఔట్లపై నోటీసులు జారీ చేసి తక్షణమే చర్యలు తీసుకొవాలని అధికారులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో కావలసిన అన్ని ఏర్పాట్లను కూడా చేయాలని ఎంపీపీ జనగామ శరత్ రావు విద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగామ శరత్ రావు, జెడ్పిటిసి గుండం నరసయ్య, సెస్ డైరెక్టర్ చందుపట్ల అంజిరెడ్డి,ఎంపీడీవో భాస్కర శర్మ మరియు మండలంలోని పలు గ్రామాల ఎంపీటీసీలు మరియు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# అంజన్న ముడుపు విప్పిన చెరుకు రైతులు

మల్యాల, మార్చి 11 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు దేవస్థానంలో ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ పునః ప్రారంభం అవుతుందనే నమ్మకంతో మల్లాపూర్ మండలానికి చెందిన చెరుకు రైతులు సోమవారం రోజున ఆంజనేయ స్వామికి కట్టిన ముడుపు విప్పి మొక్కలు చెల్లించుకున్నారు. జగిత్యాలలో ఏర్పాటు చేసిన సభలో ఐటి మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామ నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని త్వరలోనే చెరుకు ఫ్యాక్టరీని పునః ప్రారంభించి చెరుకు రైతులను ఆదుకుంటామని ఇచ్చిన భరోసాతో ముడుపు విప్పి మొక్కులు చెల్లించుకున్నట్లు చెరుకు రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి తెలిపారు.చెరుకు రైతులకు స్థానిక నాయకులు శాల్వలతో సన్మానించారు.అసెంబ్లీ ఎలక్షన్లకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వాకిటి సత్యం రెడ్డి,పన్నాల తిరుపతి రెడ్డి,మల్యాల మండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,మాజీ జెడ్పిటిసి దారం ఆది రెడ్డి,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గడ్డం నరసింహారెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,రవీందర్ రెడ్డి,జలం రాజిరెడ్డి,తిరుపతిరెడ్డి, భూమన్న, మల్లేశం,కట్కం వినయ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.





## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్నీ ఘనంగా సన్మానించిన అడవి రేగుంట మాజీ సర్పంచ్ రంగురామా గౌడ్

మల్లాపూర్ మార్చ్ 11 ( ప్రజా జ్యోతి) : మల్లాపూర్ మండల టియుడబ్ల్యూజె- ఐజెయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ అధ్యక్షులు గుగ్గిళ్ల రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సబావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి నిమిషకవి రాజేష్ లను సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, అడవి లేకుండా మాజీ సర్పంచ్ రంగు రామగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని రేగుంట గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య, నిమ్మల భూమరెడ్డి, నాయకులు సురకంటి తిరుపతి రెడ్డి, కలుసాని రాజన్న, సరుకంటి శ్రీనివాస్, గణవేని మల్లేష్ యాదవ్, మేళ్ల నరేందర్, కాటిపెల్లి నారాయణ, దండికె రవి, బషీర్, దువ్వాక నరేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



రుద్రంగి మార్చ్ 11 ప్రజా జ్యోతి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమూ జలపతి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం ప్రభుత్వ విప్ , వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించాడు. ఈ సందర్భంగా మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్, తర్రే మనోహర్, మాడిశెట్టి అభిలాష్, ఎర్రం అరవింద్,పడాల శ్రీనివాస్,జక్కు మోహన్,జక్కు వంశీ, తదితరులు ఉన్నారు.

## జీరో బిల్ రాలేదని దిగులు వద్దు

మండల పరిషత్ కార్యాలయంలో లో ధరకాస్తు చేసుకోవాలి

గంభీరావుపేట మార్చ్ 11 ( ప్రజా జ్యోతి): జీరో బిల్ గృహ జ్యోతి పథకానికి అర్హులు కానీ వారు మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజా పాలన విభాగంలో ధరకాస్తు చేసుకోవాలని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణా రావు, ఏఈ ఋషిక తెలిపారు. సెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని సెస్ వినియోగదారులు తెల్ల రేషన్ కార్డు వుండి 200 యూనిట్ లోపల విద్యుత్ వినియోగించిన గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్ రాని వారు ఎవరైనా వున్నట్లయితే తిరిగి ప్రజా పాలనలో ధరకాస్తు చేసుకోవాలన్నారు. తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంటు బిల్లు, ప్రజా పాలన జీరాక్స్ పత్రాలను మండల పరిషత్ లో అందజేయాలన్నారు.





## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షునికి సన్మానం

కోరుట్ల టౌన్, మార్చ్11 ( ప్రజాజ్యోతి ) కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనాపెల్లి సత్యనారాయణ ట్రస్మా రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు స్థానిక అక్షర హై స్కూల్లో కోరుట్ల ట్రస్మా సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకముందు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జగిత్యాల జిల్లా ట్రాస్మా కోశాధికారిగా పట్టణ ట్రస్మా అధ్యక్షునిగా పని చేశానని ఈ అనుభవంతో రాష్ట్ర ట్రస్మా ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం సంతోష దాయాకమని దీనికి సహకరించిన నా తోటి కరస్పాండెంట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పదవులు శాశ్వతం కాదని కానీ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని నాకు ఇచ్చిన ఈ భాద్యత ను సక్రమంగా నిర్వర్తించి రాష్ట్ర, జిల్లా మరియు పట్టణ స్థాయిలో ట్రస్మా సంఘ అభివృద్ధికి మరియు పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర స్థాయిలో గళం వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కార్యదర్శి బండి మహాదేవ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చౌకి రమేష్, కూడేల్ రాజేంద్ర ప్రసాద్, దీపక్, భారీ, శంకర్ శర్మ,వెంకట సిద్ధార్థ నాగభూషణం, దామోదర్ మరియు సుకుమారన్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు పరీక్షలో రాణించి మంచి మార్కులు తెచ్చుకోవాలి

**జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాసా సంజీవ్ కుమార్**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 11 ( ప్రజా జ్యోతి) : 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు మొదటి తరగతి మార్కులు సంపాదించుకొని విద్యారంగంలో మంచి పేరు తీసుకురావాలని జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాస సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ స్కూల్ లో 10 వ తరగతి వాళ్లకు ఎగ్జామ్ ఫ్యాడ్ లు పెన్నులను గడ్డం మౌశ్మి పేరు మీద కాస సంజీవ్ కుమార్ అధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మెన్ ఓంకారి రాము, మురళి, రజినీ, రాజేష్, శ్రీను, జలంధర్, వివేక్, గణేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దం రాజేంద్రప్రసాద్ ఉమా భారతిల పెళ్లిరోజును పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 11 ( ప్రజా జ్యోతి) :ముద్దం రాజేంద్రప్రసాద్ ఉమా భారతి,తో పాటు కటకం రాకేష్ సారికల దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో సోమవారం రోగులకు, సిబ్బందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎల్లవేళలా ఆదుకుంటామని వారు ఈ సందర్భంగా వారి మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ 'ఆది'కి వినతి**

వేములవాడ, మార్చి 11, (ప్రజాజ్యోతి): వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769గ్రామపంచాయతీలో సుమారుగా 60000, మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని, గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనులను చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటూ వ్యాధులు, ఆరోగ్యాలు రాకుండా ప్రజలకు సేవ అందిస్తున్నారని తెలిపారు. వారిలో అత్యధికంగా దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులు ఉన్నారన్నారు. అటువంటి కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో గత ఆరు నుండి ఏడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు నెలకు 8500 వేతనాన్ని నిర్ణయించి, ఒక కార్మికునికి చెల్లిస్తున్నదన్నారు. చాలీచాలని వేతనాలతో అప్పులు చేసుకొని బతకాల్సిన పరిస్థితి రాష్ట్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ఏర్పడిందని, తక్షణమే 6,7, నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలు విడుదల చేయాలని, పస్తులతో నిధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన హామీ ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని తదితర సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,



సిఐటియు జిల్లా నాయకులు గురజాల శ్రీధర్, సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మిక జిల్లా అధ్యక్షులు మల్యాల నరసయ్య, జిల్లా సభ్యుడు మల్లయ్య, మహేష్, కే చరణ్, ఎడెల్లి అంజలి, గంగాజల, సింగారపు రాజు, మామిడాల లక్ష్మయ్య, మల్లారం గంగరాజు, సంపనూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ముస్తాబాద్ మార్చి 11(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ కార్మికులను అక్కున చేర్చుకొని వారికి ఇరవై ఒక్క శాతం ఫిట్మెంట్ పెంచింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించిందని,పథకం ప్రారంభించినప్పటి నుంచి 28 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు.దీనికి ఆర్టీసీ ఉద్యోగులు ఎంతో సహకరించారని అందుకే వారికి సకాలంలో జీతాలు చెల్లిస్తూ వారి జీతభత్యాలు పెంచే కార్యక్రమం చేపట్టి కాంగ్రెస్ పార్టీ వారికి అండగా నిలిచింది అన్నారు. అందుకే ముఖ్యమంత్రి,ఉప



ముఖ్యమంత్రి మరియు బిసి, రవాణా శాఖ మంత్రులకు పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య,పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండేల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొండం రాజిరెడ్డి, మిర్యల్కార్ శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు,కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు సారగొండ రామ్ రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి,ఎస్సీ సెల్ బీసీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,శ్రీల ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఎదునూరి భానుచందర్, మద్దికుంట మొర్రయిపల్లె చికోడ్ కొండాపూర్ గూడెం పోతుగల్ గన్నేవారిపల్లె సేవాలాల్ తండా తేర్లుమద్ది బాదనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు కుడుదల కొండయ్య,కుమార్,కొప్పు రమేష్,గాంత రాజు,సడిమేల బాలయ్య,ఆనమేని రాజు,మల్లేష్,మున్యా నాయక్,శ్రీకాంత్,రాయం రంజిత్, మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి,సీనియర్ నాయకులు దీటి నర్సింలు, వేముల సత్యంగౌడ్,దీకొండ దశరథం,డాకూరి మహేందర్, చిట్నేని ఆంజన్ రావు, కలగొండ కిషన్ రావు,కనమెని శ్రీనివాస్ రెడ్డి,మామిండ్ల ఆంజనేయులు, తుపాకుల శ్రీనివాస్,శీలం రాజనర్సు, తోట ధర్మేందర్, యాగండ్ల మల్లేశం,బాలసాని శ్రీనివాస్ గౌడ్,సద్ది మధుసూదన్ రెడ్డి పోతారం,నవీన్ గౌడ్,కొట్టూరి నవీన్, సాయి, కొండయ్య,ముక్క నరసయ్య,మాడూరి కిషన్,ఓదెల శ్రీనివాస్,శంకర్, బొప్పా తిరుపతి,బొప్ప విష్ణు, చందు,బొప్ప రమణ తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట అభివృద్ధికి అడ్డు పడ్డది మీరే కేటీఆర్

**బిజెపి నాయకుల ఘాటు వ్యాఖ్యలు.**

గంభీరావుపేట మార్చి 11 (ప్రజా జ్యోతి): నిన్నటి రోజున బిఆర్ఎస్ పార్టీ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని. ఈరోజు గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ. బండి సంజయ్ కి సవాలు విసురుడు కాదు మేమే మీకు సవాల్ విసురుతున్నాం గంభీరావుపేట మండల ప్రజలను మీరు మోసం చేసిరని రూపిస్తామని గంభీరావుపేట మండలంలో ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు మొండిచేయి చూపించారని 9వ ప్యాకేజీకి ఎగనామం పెట్టారని రోడ్డు వెడల్పును కూడా అక్కడే ఆపేసారని గంభీరావుపేట టు లింగన్నపేట బ్రిడ్జి నిర్మాణ పనులు ఎన్నికల ఓట్లు దండుకోనీ తుంగలో తొక్కారని కొత్తపల్లి కి డబ్బులు రోడ్డు కొరకు ప్రజలను మోసం చేశారని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి నిధులను తమవిగా చెప్పుకొని పబ్బం గడిపారని మీ పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి బోయిన్పల్లి వినోద్ రావు లాగా మా బండి సంజయ్ అన్న భూదాన్ భూములను కబ్జా చేయలేదని చెప్పుకోచ్చారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే కాదు ప్రజలు కూడా మిమ్మల్ని గ్రామాల్లోకి రాకుండా తరిమికొడతారని హెచ్చరించారు. మిస్టర్ కేటీఆర్ మా నాయకుడు బండి సంజయ్ పై నరేంద్ర మోడీ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంట అశోక్ మండల ఉపాధ్యక్షులు యలేందర్ మాజీ వార్డు సభ్యులు రాజిరెడ్డి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పరుష గౌడ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్ యువ మోర్చా అధ్యక్షులు విగ్నేష్ నాయకులు నాగరాజుగౌడ్ రాజు గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్నీ ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ రంగురామా గౌడ్

మల్లాపూర్ మార్చ్ 11 ( ప్రజా జ్యోతి) : మల్లాపూర్ మండల టియుడబ్ల్యూజె- ఐజెయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ అధ్యక్షులు గుగ్గిళ్ల రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సబావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి నిమిషకవి రాజేష్ లను సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, అడవి రేగుంట మాజీ సర్పంచ్ రంగు రామగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని రేగుంట గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య, నిమ్మల భూమరెడ్డి, నాయకులు సురకంటి తిరుపతి రెడ్డి, కలుసాని రాజన్న, సరుకంటి శ్రీనివాస్, గణవేని మల్లేష్ యాదవ్, మేళ్ల నరేందర్, కాటిపెల్లి నారాయణ, దండికె రవి, బషీర్, దువ్వాక నరేంధర్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటీజేన్స్ తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**ఆదనపు కలెక్టర్ పి.రాంబాబు.**



జగిత్యాల ప్రతినిధి మార్చి 11 ( ప్రజా జ్యోతి) : వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.రాం బాబు అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యం లో సంఘాల ప్రతినిధులు జిల్లా ఆదనపు కలెక్టర్ (రేవెన్యూ) గా పి.రాం బాబు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పుష్పగుచ్ఛం లు అందించి,సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ,సీనియర్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ పిలుపు పత్రిక లను అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధులకు రాష్ట్ర,జిల్లాల వ్యాప్తంగా సేవలు అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ను,సంఘ ప్రతినిధులను అభినందించారు. వయోవృద్ధు లైన తల్లిదండ్రులను నిరాదరిస్తున్న ,వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. .అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదర్శ ప్రజా అదనపు కలెక్టర్ గా ప్రజల మన్ననలు పొందిన పి.రాం బాబు జగిత్యాల జిల్లా ఆదనపు కలెక్టర్ గా రావడంతో జగిత్యాల జిల్లాలో ప్రజలకు చాలా మేలు జరుగుతుందని కొనియాడారు. జగిత్యాల జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో ఆర్డీవోలు పరిష్కారం చేసిన వయోధికుల కేసుల పరిష్కారం లో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లా నెంబర్ వన్ గా నిలిచిందని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్,,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజ్, వి.ప్రకాశ్ రావు, ఎం.డి.యాకూబ్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా ,డివిజన్,మండల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంజాయితో జీవితం నాశనం

**జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ సబ్ జైలులో ఉన్న ఖైదీలకు అవగాహన**





జగిత్యాల క్రైమ్, మార్చి 11 (ప్రజాజ్యోతి) : దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దు, అని ఒక మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గంజాయి సేవిస్తూ పట్టుబడి జగిత్యాల సబ్ జైలులో ఉన్న వారికి సోమవార కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా చాలావరకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కౌన్సిలింగ్ కార్యక్ర మం మంచి మార్గమని అయినా మార్పు రాకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని లేని పక్షంలో చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కౌన్సిలింగ్ లలో కూడా మాదక ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డీఅడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారుత. గంజాయికి అలవాటు పడి మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన డీఅడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని, మీ చుట్టుపక్కల లేదా మీ యొక్క గ్రామాల్లో ఎవరైనా గంజాయికి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు. గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కౌన్సిలర్ నాగేశ్వర్ ద్వారా గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి, ఆరోగ్య సమస్యల గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ టీఎస్ నాబ్ కోఆర్డినేటర్ ఇన్స్పెక్టర్ జీ వెంకటేశ్వర్లు, సబ్ జైలర్ మోగ్లేష్ పాల్గొన్నారు.

# మహిళల భద్రత, రక్షణకి షీటీమ్స్ తో మరింత భరోసా

**జగిత్యాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన**







జగిత్యాల క్రైమ్, మార్చి 11 (ప్రజాజ్యోతి) : మహిళల భద్రత, రక్షణకి షీటీమ్స్ తో మరింత భరోసా లభిస్తోందని స్థానిక పోలీసులు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో షీ టీం, ఏహెచ్టీయూ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు, షీటీమ్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 8712670783 వాట్సప్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా పరిధిలో పాఠశాలలు/కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీటీమ్ ఫోన్ నెంబర్ 8712670783కి కాల్ చేసిన కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొందాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏఎస్సైలు వలీబేగ్, ఉమెన్ కానిస్టేబుల్లు సౌజన్య, పూజిత, మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాయత్రి కళాశాలలో క్రీడా పోటీలు ప్రారంభించిన కరస్పాండెంట్ వీరరాజు



జమ్మికుంట, మార్చి11( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో క్రీడా పోటీలుని కళాశాల కరస్పాండెంట్ ముష్క వీర రాజు ప్రారంభించారు...ఈ సందర్భంగా కరస్పాండెంట్ ముష్క వీర రాజు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటుగా ఆటల పోటీల వల్ల మానసిక ఉల్లాసంతో పాటుగా శారీరకదారుఢ్యం విద్యార్థుల్లో పెంపొందుతుందని అదే విధంగా పోటీ తత్వ భావన పెరుగుతుందని తెలిపారు..ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ కళాశాలలో ప్రతి సంవత్సరం అకాడమిక్ క్యాలెండర్ లో భాగంగా పది రోజులు ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తూ మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీలకు సంసిద్ధులుగా చేసేందుకు ప్రణాళికలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అంజిబాబు, రమేష్, సాగర్, కరుణ, మధుకర్, చంద్రయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



## మారం జగదీశ్వర్ ను కలిసిన జిల్లా టీఎన్జీవో నాయకులు

సిరిసిల్ల, మార్చి 11, (ప్రజాజ్యోతి): టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులుగా మారం జగదీశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక పట్ల టీఎన్జీవో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఏలుసాని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శనంలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పాధి హామీ కూలీలకు కూలి 600 చెల్లించాలి

**జిల్లా సిపిఎం పార్టీ డిమాండ్**



రాజన్న సిరిసిల్ల, మార్చి 11, (ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్నటువంటి ఉపాధి కూలీలకు ఈ కేంద్ర ప్రభుత్వం 600 రూపాయలు చెల్లించాలని జిల్లా సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమ న్వయం చేసుకొని పనిచేసే ప్రదేశంలో నీటి వసతి, టెంటు సౌకర్యం, మెడిసిన్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వారు చేస్తున్న పనికి వారికి వస్తున్న డబ్బులు వారి కుటుంబ పోషణకు ఏ మూల సరిపోవడం లేదని, కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ఉపాధి హామీ కూలీలకు కనీస కూలి 600 రూపాయలు వచ్చే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, ఉపాధి హామీ కూలీలు కనకయ్య, రవి, కన్నం మల్లేశం, సత్తిరెడ్డి, మహిళా ఉపాధి కూలీ కార్మికులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై పొక్సో కేసు నమోదు

వేములవాడ, మార్చి 11, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణ పోలిస్ స్టేషన్ లోసోమవారం ఒకరిపై కిడ్నాప్, రేప్, పోక్సో నమోదు చేసినట్లు సీఐ పి కరుణాకర్తెలిపారు. జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావుపేటకు చెందిన మైధంసాయి కుమార్ మైనర్ అమ్మాయిని జగిత్యాల ల్లాలో కిడ్నాప్ చేసి,వేములవాడలోని ఓ ప్రైవేట్ గదిని అద్దెకు తీసుకొని బలవంతంగా అత్యాచారంచేయగా, అమ్మాయి సంబంధికుల ఫిర్యాదు మేరకు ఎస్సీ-ఎస్టీ యాక్ట్ లలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కొండాపూర్ గ్రామంలో మీకోసం పోలీస్



ముస్తాబాద్ మార్చి 11(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో సీఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాల పట్ల సీసీ కెమెరాలు వినియోగం,రోడ్డు భద్రత అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాగాలతో మోసపోయిన వారు పోలీసు వారికి సమాచారం అందించి తక్షణమే పోలీసు సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు తెలిపారు.వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించి పోలీసు శాఖకు సహకరించాలని, రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.గ్రామంలోని ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, నేరస్తులను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ఎస్సై కే శేఖర్ రెడ్డి ముస్తాబాద్ పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

సుల్తానాబాద్ మార్చ్ 11( ప్రజా జ్యోతి) వేసవి కాలంలో సంద ర్శకుల దాహాన్ని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు సోమవారం సుల్తానాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే సందర్శకులకు దాహం తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో దివ్యదర్శన్ రావు మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ ఆర్ ఐ లు శ్రీవాణి స్వాతి తో పాటు పలువురు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ చలివేంద్రం ఏర్పాటు

**జడ్జిల చేతులమీదుగా ప్రారంభం**



వేములవాడ, మార్చి 11, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్ట ణంలోని కోర్టు ఆవరణ, మహిళ న్యాయవాదుల గదులలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం సీనియర్సివిల్ జడ్జి సట్టు రవీందర్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయిప్రారంభిం చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ మహిళ న్యాయవాదులకు కోర్టులో ప్రత్యేక రూమ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని, వేసవికాలం కోర్టుకు విచ్చేసే కక్షి దారులకు కోర్టు ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, వారి దాహార్తిని తీరుస్తున్న బార్ అసోసియేషన్ ను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఏజిపి గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్, న్యాయవాదులు నాగుల సత్యనారా యణ, తిరుమల గౌడ్, పురుషోత్తం, కిషోర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, చర్ల ఆనంద్ కుమార్, పర్లపెల్లి అంజయ్య, అవధూత రజనీకాంత్, కటకం జనార్ధన్, నాగుల సంపత్, మహిళ న్యాయవాదులు సంగీత, అన్నపూర్ణ, సుజాత, మమత, నయిమా నసీరా ,లక్ష్మి ప్రసన్న, సుప్రియ ఉన్నారు.

## కదనభేరి బహిరంగ సభకు తరలిరావాలి

**మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు**

హుజూరాబాద్/ ప్రజా జ్యోతి : కరీంనగర్లోని ఎస్సారార్ కళాశాలలో మంగళ వారం జరిగే కదనభేరి బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు పిలు పునిచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన శంఖారావాన్ని ఈ వేదికగా పార్టీ అధినేత కేసిఆర్ పూరించబోతున్నారని తెలిపారు. హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి 25 వేల మందిని సభకు తరలించేందుకు సమీకరిస్తున్నట్లు, ఇందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. మన రాష్ట్రానికి నిజమైన రక్షణ, ప్రయోజనాలు, అభివృద్ధికి కేంద్రం నుంచి రావాల్సిన హక్కులను, విభజన చట్టం హక్కులను సాధించుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ గెలుపు అవసరమన్నారు. ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్యాదవ్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు వర్దినేని రవీందర్ రావు లు పాల్గొన్నారు

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి..

సంతోష్ తాను దివ్యాంగుడి నని తనకు సదరం సర్టిఫి కెట్ వచ్చినప్పటికీ పెన్షన్ రావడంలేదని దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణం జ్యోతినగర్ కు చెందిన నూతి రామస్వామి తన కుమారుడు ఆస్తి పంపకం చేయమని ఇంటికి వచ్చి చిత్ర హింసలకు గురి చేస్తున్నారని, తనకు, తన భార్యకు రక్షణ కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విధులకు హాజరయ్యే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిం చాలని, సకాలంలో కార్యాలయ విధులకు హాజరుకావా లని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని పలుమార్లు సూచించినప్ప టికి పలు అధికారులు ఆలస్యంగా రావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తు లో తీరు మార్చుకో వాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుం



దని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ పని వేళల్లో జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లే పక్షంలో కార్యాలయంలో బాధ్యత గల మరో అధికారి అందుబా టులో ఉండేలా చూసుకోవాలని, వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో కార్యాలయ సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలలోని సిబ్బంది తమ సమస్యలు తెలిపేం దుకు వస్తున్న ప్రజలతో బాధ్యతారహితంగా, అమర్యా దగా ప్రవర్తిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ప్రతి జిల్లా అధికారి తన కార్యాలయ పరిధిలో సమావేశం నిర్వ హించుకుని ప్రజలతో వ్యవహరించాల్సిన తీరుపై అవ గాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యలు తెలియజేసేందుకు కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజలకు సేవ చేసేందుకే ప్రభుత్వం మనకు జీతం చెల్లిస్తుందని ఆ అంశాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచు కోవాలని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, ప్రజలతో అమర్యాదగ మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను అత్యధిక ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదే శించారు. మనకు వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి పై కార్యాలయాలకు పంపితే, ఆ దరఖాస్తుల స్థితిగతులపై నిరంతరం ఫాలో అప్ చేయాలని, మన సొంత సమస్య పరిష్కారానికి ఏ విధంగా పరితపిస్తామో, అదే శ్రద్ధతో మన కార్యాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారం అయ్యేవరకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి జిల్లా అధికారి కార్యాలయంలో అవసరమైన సదు పాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తా మని, ప్రతి జిల్లా అధికారి తప్పనిసరిగా ప్రత్యేకమైన క్యాబిన్ ఉండే విధంగా అవసరమైన పార్టీషన్ చేసుకోవా లని, అదేవిధంగా కార్యాలయానికి అవసరమైన సామాగ్రి, ఇతర వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమ ర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సిహెచ్. మధుమో హన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సకల జనుల పార్టీ

మొదటిపేజీ తరువాయి..

మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారంటీ లు అమలు చేసి చూపుతుందని, కాంగ్రెస్ పార్టీ అని ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుంద న్నారు. మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా మహిళా సాధికారత దిశలో నడిపించడమే కాంగ్రెస్ పార్టీ అంతిమ లక్ష్యమన్నారు. ఉచిత విద్యుత్ అయినా 500 కే గ్యాస్ సిలిండర్ అయినా, ఇప్పుడు సొంతింటి కల నెరవేర్చే ఇందిరమ్మ ఇల్లు అయినా పేదల కోసమే – మహిళల కోసమే – తెలంగాణ సంక్షేమం కోసమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ధనిక రాష్ట్రమని డబ్బా కొట్టిన కేసీఆర్ 7 లక్షల కోట్ల అప్పు చేసి, ఊరికి 7 ఇళ్లు అయిన ఇచ్చారా అని గుర్తుచేశారు. పదేండ్లు అధికారమిస్తే వందల ఎకరాల ఫార్మ్ హౌజ్ కట్టుకున్నాడు తప్ప, పేదల ఇళ్లకు ఒక్క ఇటుకైన పేర్చాడా అని ప్రశ్నించారు. ఇల్లు కట్టుకునే పేదలకు ఓ సారి 5 లక్షలు అని మరోసారి 3 లక్షలు అని జనాలను మభ్య పెట్టాలని చూశారని, తెలివైన తెలంగాణ సమాజం వారికి కర్రు కాల్చి వాత పెట్టి ఫార్మ్ హౌజ్ కి సాగ నంపిందని ఎద్దేవా చేశారు. పేదలకు ఇల్లు కట్టివ్వ లన్న దృఢ సంకల్పం ఆనాడైనా – ఈనాడైన ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. పేదల ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలను అందించడమే కాదు, ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కూడా అందిస్తుంద న్నారు. రాష్ట్రంలో హనుమంతుడి గుడి లేని ఊరు లేదని, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదన్నారు. కాంగ్రెస్ అంటే నమ్మకం అని, కాంగ్రెస్ అంటే భరోసా అన్నారు. కాంగ్రెస్ అంటే తెలంగాణ బతుకుకు గ్యారంటీ – తెలంగాణ భవిష్యత్ కి గ్యారంటీ పార్టీ అని కొనియా డారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం చాలా పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు అందుతుందన్నారు. పేదోడి సొంతింటి కలను నెరవేర్చడం తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మొదటి దశలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ఈ పథకం వర్తించనుందని, ప్రభుత్వం రూ 22,500 కోట్లతో 4,50,000 ఇళ్లను మొదటి దశలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు అందనుం దని మంత్రి తెలిపారు.. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ లు ఇస్తామని ఇవ్వలేకపోయిందని, పేదోడికి సొంతింటి కలను దూరం చేసిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా లక్షలాది ఇళ్ళ నిర్మాణం చేశామనీ, ఇప్పుడు మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోపు ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించా మని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తన నియోజ కవర్గం హుస్నాబాద్ లో నిజమైన లబ్దిదారులు పేదలు సొంత జాగా ఉండి ఇల్లు లేని పేదలకు మొదటి దశలో 3500 ఇళ్లు మంజూరయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. ఈ పథకాన్ని ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,డిప్యూటీ సిఎం బట్టి విక్రమా ర్కకి, మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు

రాయికల్, మార్చి 11 (ప్రజాజ్యోతి) : రాయికల్ మండల్ రామాజీపేట్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి హరీష్ రావు, నాయకులు బేతి రాజేందర్, రిటైర్డ్ పంచాయితీ రాజ్ ఏఈ వెంకట్రామ రావు, బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతు న్నారని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

రాయికల్, మార్చి 11 (ప్రజాజ్యోతి) : యువకుడిని హత్య చేసిన కేసును ఛేదించిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. సోమవారం అరెస్టు చేసిన నిందితుల వివరాలను పోలీసులు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 8న రాయికల్ మండలం తాట్లవాయి గ్రామములో నాగెల్లి సురేష్ (24)అనే యువ కుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి వ్యవసాయ బావిలో పడేసిన సంఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. హత్యకేసును రాయికల్ పోలీసులు మూడు రోజుల్లో ఛేదించారు. అదే గ్రామానికి చెందిన నాగెల్లి భూమేష్ అనే వ్యక్తి తన భార్యతో మృతుడు నాగెల్లి సురేష్ సాన్నిహిత్యంగా ఉంటున్నాడనే హత్య చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలినట్లు జగిత్యాల



డీఎస్పీ రఘు చందర్, రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు. నాగెల్లి సురేష్ తన భార్యతో చనువుగా ఉంటు న్నాడనే అనుమానం తో సురేష్ తన వ్యవసాయ పొలానికి వెళ్లిన క్రమంలో పథకం ప్రకారం అక్కడే మాటు వేసిన భూమేష్ ను కత్తితో హతమార్చి ఎవరికీ అనుమానం రాకుండా వ్యవసాయ బావిలో పడేసినట్లు పోలీసులు తెలిపారు. వ్యవసాయ పొలానికి వెళ్లిన సురేష్ ఎంతకీ తిరిగి ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చి కుటుంబ సభ్యులు వ్యవసాయ పొలానికి వెళ్లి చూసే సరికి అతని చెప్పులు పొలం గట్టుపై కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వ్యవసాయ బావిలో నీటిని తోడించగా సురేష్ మృతదేహం బయటపడింది. నేరస్తుడు అప్పటి నుంచి పరారీలో ఉండగా సోమవారం పట్టుకున్నారు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు భూమేష్ పై కేసు నమోదు చేసి అతని వద్ద నుంచి బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలిం చారు. కాగా కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరిం చిన సిబ్బందిని పోలీసు అధికారులు అభినందించారు.